# తీర్పు తీర్చటానికి తలంపులు

## Motives for Judging

**లేఖనం:** మత్తయి 7:1-5.

## ఉపోద్ఘాతం

*మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు. మీరు తీర్చు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును, మీరు కొలుచు కొలత చొప్పుననే మీకును కొలువబడును.*
*మత్తయి 7:1-2*

క్రీస్తు శరీరంలో యూదా మరియు అన్య ప్రజల సహవాసాన్ని నిర్వహించటానికి తాను చేస్తున్న ప్రయత్నంలో భాగంగా రోమా పరిశుద్ధులకు అపొస్తలుడైన పౌలు యేసు ఆజ్ఞను తెలియజేస్తున్నాడు.

*కాబట్టి తీర్పుతీర్చు మనుష్యుడా, నీవెవడవైనను సరే నిరుత్తరుడవైయున్నావు. దేని విషయములో ఎదుటివానికి తీర్పు తీర్చుచున్నావో దాని విషయములో నీవే నేరస్థుడవని తీర్పు తీర్చుకొనుచున్నావు; ఏలయనగా తీర్పు తీర్చు నీవును అట్టి కార్యములనే చేయు చున్నావు కావా? అట్టి కార్యములు చేయువారి మీద దేవుని తీర్పు సత్యమును అనుసరించినదే అని యెరుగుదుము. అట్టి కార్యములు చేయువారికి తీర్పు తీర్చుచు వాటినే చేయుచున్న మనుష్యుడా, నీవు దేవుని తీర్పు తప్పించుకొందువని అనుకొందువా?*
*రోమా 2:1-3.*

పైన చెప్పబడిన లేఖన భాగ సందర్భంలో, యేసు జీవిత సూత్రాలను పౌలు మరొక స్థాయికి మోసికొని వెళ్లాను. ఒక వట్టి మనుష్యుడు మరొక వ్యక్తిపై తీర్పు తీర్చినప్పుడు అతడు లేక ఆమె "దేవునితో ఆటలాడుతున్నారనేది" అతడు చెప్పే విషయము. యాకోబు కూడా అదే విషయాన్ని చెప్పాడు (యాకోబు 4:11, 12). ప్రజలకు తీర్పు తీర్చటం అనేది ఒకని స్నేహితుల యొక్క ఉగ్రతను బయటకు రప్పిస్తుంది మరియు అది దేవుని ఉగ్రతను బయలుపరుస్తుంది. తీర్పు తీర్చే విషయాన్ని గూర్చి మనలనందరిని పశ్చాత్తాపానికి తీసుకురావడానికి చెప్పబడిన విషయాలు సరిపోతాయి; అయిననూ, తీర్పు తీర్చటం అనేది ఒక చెడ్డ విషయమని మరియు నీచ ఆత్మ యొక్క అలవాటని అనేక మంది ప్రజలకు ఇప్పటికే తెలుసు. కనుక మనం దీనిని ఎందుకు చేస్తున్నాం? ఈ పాఠంలో జవాబు చెప్ప ప్రయత్నించేది ఈ ప్రశ్నకే.

ఇతరులకు తీర్పు తీర్చే అలవాటు గల మనలను గూర్చి మరియు ప్రజలందరి గూర్చి పూర్తిగా అర్థం చేసుకోవటానికి, మిశ్రిత భావాలను (complexes) గూర్చిన మన గత సమాచారాన్ని మనం తిరిగి పరిశీలించాల్సిన అవసరత ఉంది. దయచేసి 4వ భాగం, నాల్గో పాఠంలోని ఉపోద్ఘాతాన్ని చూడండి. ఆ సందర్భంలో మనం భయమనే మిశ్రిత భావాన్ని పరిగణించాము. ఒక మిశ్రిత భావం అనేది మనస్సాక్షి నుండి అణచివేయబడిన కోరిక. తర్వాత ఇది "అసంకల్పిత స్థితి" గల విభాగంలో ప్రజలు బంధించిన ఒక శక్తివంతమైన ఉద్రేకంగా మారుతుంది. ఈ ఉద్రేకమే ఒక మిశ్రిత భావంగా చెప్పబడింది, ఎందుకంటే ఇది జ్ఞానహీనమైన పద్ధతులలో ఇతరుల పట్ల మరియు సంఘటనల పట్ల ప్రజలు స్పందించేలా కారణమవుతుంది. మిశ్రిత భావాలకు అనేకమైన గుర్తింపు కార్డులున్నాయి.

ఎవరో ఒకరు ఇలా చెప్పడం మనం తరచుగా వినియున్నాము; "అతనికి లేక ఆమెకు న్యూనతా భావముంది." భయం మరియు కోపం వంటి మిశ్రిత భావాల వలెనె ఇవి గుణాన్ని బలహీనపరచే కలహించు స్వభావం గల శక్తులైయున్నాయి. ప్రజలు పూర్తి చేయటానికి వారు కోరుకొనిన లక్ష్యాలను చేరుకొనుటకై వారి కవసరమైన సమయాన్ని, శక్తిని అవి వారి నుండి దొంగిలిస్తాయి. ఒకని వ్యక్తిత్వం మరియు గుణం యొక్క పనికి సంబంధించి అవి పటిష్టత లేనివై ఉన్నాయి.

మిశ్రిత భావాల యొక్క విధ్వంసకర శక్తి అవి పని చేసే తీరులో ఉంటుంది. ఒక వ్యక్తి యొక్క ఎరిగిన స్థితిలో వాటి నివాసము లేదా ఉనికి (habitat) బంధింప బడినప్పటికిని, మానసిక అనారోగ్య ప్రవర్తనతో మిశ్రిత భావాలు వాటికవే వ్యక్తమ వుతాయి. అతడు లేక ఆమె ఏమి చేస్తున్నారో దాని వెనుక ఉన్న అసలు కారణాన్ని వ్యక్తి ఎరుగకపోవచ్చు. మిశ్రిత భావాలు ధైర్యాన్ని పోగొడతాయి. అలాగే అవి ఒకని స్నేహితులను, శత్రువులుగా చేసే అవకాశం కూడా కలిగి వున్నాయి. న్యూనతా భావాలతో ఉన్న ప్రజలు ఇతర ప్రజలకు ప్రతికూలంగా తీర్పు తీర్చే అవకాశముంది. ఇతరులను గూర్చిన వారి తీర్పుకు వారి స్వంత "స్వభావము"లో ఉన్న లోపాలకు ప్రత్యక్ష సంబంధం ఉంది.

మహిమ కొరకైన ప్రజల స్వాభావిక అవసరతను భయపెట్టే పరిస్థితిలోనికి తమను ఏదైనా లేక ఎవరైనా నెట్టినప్పుడు తమను తాము కాపాడుకోవటానికి ప్రజలు ఉపయోగించే రక్షణ సంవిధానములకు (defence mechanisms) సంబంధించి ఈ అంశం బాగా దగ్గరగా ఉంటుంది. ఈ రక్షణ సంవిధానాలలో కొన్ని క్రిందఉన్నాయి.

- అణచి వేయుట. (Repression) — బాధాకరమైన అనుభవాలను జ్ఞాపకం చేసు కోవడాన్ని ఎదిరించుట.
- ప్రతిచర్య రూప నిర్మాణం. (Reaction Formation) — జయించటానికి కష్టపడేవారికి వ్యతిరేకంగా ఉండే ప్రవర్తన రూపాలను వహించుట.

- యత్నం. (Projection) — తమలో తమను గుర్తించుకొనుటకు వారు విముఖతగలవారని ఇతరులకు ఒక లక్షణాన్ని యత్నించుట.
- మళ్లించుట. (Sublimation) — లైంగికత్వము నుండి శక్తిని లైంగికత్వమునకు సంబంధములేని వాటికి మళ్లించుట, అంటే ఆటలు వంటి వాటికి శక్తిని మళ్లించుట.
- తర్క విశిష్టత (Rationalization) — ఇతరులను నిందించుట.
- స్థానభ్రంశం. (Dispalcement) — ఒకని స్వభావం నుండి వైరములను ఇతరులకు మళ్లించుట.
- ప్రత్యావర్తనము.(వెనుకకు పోవుట) (Regression) — అభివృద్ధి యొక్కతొలి స్థానాలలో సంతృప్తి నిచ్చిన ప్రవర్తనా రూపాలకు వ్యక్తులు వెళ్లుట (resort)

## పాఠం

అయినప్పటికిని, కొంత మంది ప్రజలు ఇతరులకు తీర్పు తీర్చేటప్పుడు వారు చేస్తున్న దాని విషయంలో చాలా ఎరిగిన వారైయుంటారు. అంటే వారు ఎలాంటి పరిస్థితిలోనైనా "స్వ గౌరవాన్ని" కాపాడుకోవటానికి ప్రయత్నించే ప్రజలు. మనమందరము మనల్ని మనం ప్రేమించుకోవాల్సిన అవసరం ఉంది; అయినా, మనం "స్వ-ప్రేమ" మరియు "స్వ-గౌరవం" మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తప్పక గమనించాలి. మనలో మనం చూసే తప్పును సరిచేసుకోవడానికి మనం ప్రయత్నించి నప్పుడు మనకి మనం ప్రేమను చూపుకుంటాం. క్రమంగా లేని స్థితులను సరిచేసుకోని ప్రజలు ఈ సంగతులను ప్రేమించే స్థితిని వారు కలిగియుండరు. మనల్ని మనం పరిశీలించుకుని మనలో పగిలింది ఏదైననూ మనం చూసినప్పుడు, మనం దానిని అతికించాల్సిన అవసరం ఉంది మరియు మనల్ని మనం ప్రేమించు కుంటున్నట్లయితే మనం అలా చేస్తాము.

ఏ పరిస్థితిలోనైనా స్వ గౌరవాన్ని కాపాడుకోవటానికి యత్నించే ప్రజలు, అంటే తమను గూర్చి తాము మంచిగా భావించుకోడానికి ప్రయత్నించే ప్రజలు, తప్పుగా ఉన్న దానిని వారు సరిచేసుకోకపోతే, తమను తాము ప్రేమించుకోవడం లేదని అర్థం. "మనము పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చు కొందుము మరియు మనలో సత్యముండదు" 1 యోహాను 1:8. తమను తాము ప్రేమించుకోని ప్రజలు ఇతరులను కూడా ప్రేమించరు; కాబట్టి, వారు ఇతరులకు తీర్పు తీరుస్తారు. వారు పాపాన్ని ఒప్పుకోవటానికి నిరాకరిస్తారు, కొన్ని సందర్భాలలో తమకు తాము కూడా పాపాన్ని ఒప్పుకోరు. యేసు ప్రకారం, తమ స్వంత పాపాలను దాచిపెట్టుకొనుటకై వారు ఇతరులకు తీర్పు తీరుస్తారు. వాస్తవానికి, వారు తమ స్వంత పాపాన్ని బయట పెడుతున్నారు, ఎందుకంటే తమ స్వంత పాపాలకు సంబంధించిన విషయాలలో ఇతరులపై తీర్పును తీరుస్తారు.

"ప్రజలు ఇతరులకు ఎందుకు తీర్పు తీరుస్తారు" అనే దానిలో మనం మరింత లోతును త్రవ్వకమునుపు, ఒక ప్రాముఖ్యమైన విషయాన్ని స్పష్టం చేసుకొందాము. మత్తయి 7:1లో ఉన్న యేసు ఆజ్ఞ "తీర్పు తీర్చకుడి" అనే దానిని మత్తయి 7:15లో "అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి" అని ఆయన చెప్పిన దానిని సరిచూసుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం అబద్ధ ప్రవక్తలను మనం చూడటమేనా, లేదా వారి సలహాలో మనం ఫలించని దానిని చూసి తీర్పు తీర్చుటకు సిద్ధపడాలా? గొఱ్ఱెల చర్మములో వచ్చే అబద్ధ ప్రవక్తలు తీర్పు తీర్చే వారిని మనం చూడాలని యేసు మనకు బోధిస్తున్నట్లు కనిపిస్తుంది. "యేసుక్రీస్తు దాసుడును, యాకోబు సహోదరుడునైన యూదా", "పిలువబడినవారికి" ఈ ప్రత్యేకమైన ఉద్దేశం కోసం ఒక పత్రికను వ్రాసాడు (యూదా 1వ.). "గొఱ్ఱె చర్మములో ఉన్న అబద్ధ ప్రక్తలను" గుర్తించి వారికి తీర్పు తీర్చమని అతడు వారికి బలంగా జాగ్రత్త చెప్పాడు.

కొంత మంది సంఘ సభ్యులకు తీర్పు తీర్చవద్దని చెప్పబడినప్పుడు వారు గలిబిలి కావచ్చు. సంఘంలో ఒక పాపియైన వ్యక్తిని గూర్చి తీర్పు తీర్చని కారణంగా కొరింథీయు లను పౌలు తిడుతున్న పరిస్థితిని కొంత మంది సంఘ సభ్యులు విన్నప్పుడు వారు గలిబిలికావచ్చు (1 కొరింథీ. 5:1-13). నాలుగవ అధ్యాయంలో మూడవ వచనం నుండి ఐదవ వచనం వరకు ఉన్న వాక్య భాగంలో క్రైస్తవ తీర్పు కొరకు ప్రమాణమును పౌలు అప్పటికే చెప్పడమనేది తప్పక గమనించాలి. ప్రజల మనస్సాక్షికి సంబంధించి క్రైస్తవులు తీర్పు తీర్చరు. మనం ఇతర ప్రజల ప్రేరణలకు తీర్పు తీర్చకూడదని గ్రహించాము. అయితే వారి ఫలాన్ని బట్టి క్రియల విషయంలో తీర్పు తీర్చటానికి మనకు బాధ్యత ఉంది (మత్తయి 7:15-20). అయినా సరే, ప్రవర్తనను గూర్చిన మన తీర్పులలో మనం తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఒక ప్రవక్త యొక్క ఫలంపై ఆధారపడి మనం చేసే తీర్పు అనేది కేవలం వారి ప్రవర్తనపై ఆధారపడి మనం చేసే తీర్పు కంటే మరింత యుక్తమైనది. యేసు పరిసయ్యులతో, "వెలిచూపును బట్టి తీర్పు తీర్చక న్యాయమైన తీర్పు తీర్చుడనెను." యోహాను 7:24. మన కళ్లు నెత్తి మీద పెట్టుకొని న్యాయమైన తీర్పు తీర్చటానికి మనం విఫలమైతే దేవుడు మనకు తీర్పు తీరుస్తాడు.

మన సహోదరులను గూర్చి మనం తీర్పు తీర్చకూడదని మనకందరికి తెలుసు, అంటే అది అతని లేక ఆమె ఫలం కానంత వరకు మనం తీర్పు తీర్చకూడదు. ప్రశ్న ఏమిటంటే, మనం మొదటి స్థానంలో ఎందుకు తీర్పు తీరుస్తాము? చాలా కారణాలున్నాయి మరియు వాటిలో చాలా వరకు గౌరవించదగినవి కావు. తీర్పు తీర్చినందుకు ప్రతిఫలం పొందిన ప్రజలు కొద్దిమందే.

అయినా సరే, మనం ఇతరులకు తీర్పు తీర్చడానికి ఇది కారణం కాదు. మనం గనుక ఇతర ప్రజల ప్రేరణలకు తీర్పు తీరుస్తుంటే, మనం దానిని ఎందుకు చేస్తాం? వారు తమను అభివృద్ధి చేసుకోవాలని వారికి సహాయపడటంలో మనం ఆసక్తి కలిగియున్నామా? బహుశ కాదు, ఎందుకంటే సాధారణంగా మనం ప్రజలకు తీర్పు తీర్చేటప్పుడు మనం కేవలం వారి బలహీనతలను మాత్రమే చూస్తాము, యేసు బోధించిన శుద్ధ హృదయపు వైఖరిని మనం ఉపయోగించము.

మన స్వంత స్వభావం యొక్క బలహీనతలో భయంకర సత్యం కనబడుతుంది. మనం ఇతర ప్రజల ప్రేరణలకు, తలంపులకు మన పాపాలను మరియు బలహీనత లను చేర్చటానికి అలవాటుపడిపోయాము. వక్రబుద్ధిగలవాడు లోకమంతయు వక్రమైనదని తలుస్తాడు. అబద్దాలు చెప్పే వ్యక్తి ఇతరులు యదార్థమైన వారని తలంచడు. తీర్పు తీర్చేవారు తమ వలన బలవుతున్నవారు దొంగిలించడం గాని అబద్ధంలో పట్టుబడటం గాని ఎన్నడూ చూసియుండక పోవచ్చు. అయినాసరే వారు ప్రజలను ఏదో ఒక చర్యలో పట్టుకొన్నట్లుగా వారికి తీర్పు తీర్చి వారిని నమ్మరు.

మనం ఇతరులను గూర్చి తీర్పు తీర్చే విషయాలే మన స్వంత పాపాలై వున్నాయని యేసు మనకు చెప్పాడు. ఇతరులపై నిందలు వేసి సాధకం చేసే చెడు జీవనశైలి నిజానికి మనం జీవిస్తున్న కొలత లేదా ప్రమాణమై ఉంది. యేసుకు నిజంగా మన గురించి అంత వ్యక్తిగతంగా తెలుసా? యేసు "మనుష్యుని ఆంతర్యమును ఎరిగినవాడు. గనుక ఎవడును మనుష్యుని గూర్చి ఆయనకు సాక్ష్యమియ్యనక్కరలేదు." యోహాను 2:25 అని యోహాను చెప్పాడు.

మన స్వంత పాపాలను గూర్చి మనం జాగ్రత్తగా ఉండటం మనకు కష్టం. "బాహ్యమైన వైఖరి" (objective attitude) ని అభివృద్ధి చేసుకోవటం ద్వారా మనం దీనిని చేయగలము. మనం ఎందుకు తీర్పు తీరుస్తామో దానిని గూర్చిన సత్యాన్ని మనకు చెప్పడం ద్వారా బాహ్యమైన విశ్లేషణ కొరకైన సాధనాన్ని యేసు మనకు ఇచ్చాడు. ఇతరులకు మనం తీర్పు తీర్చటాన్ని వినటం ద్వారా మన స్వంత పాపాలను గూర్చి మనం తెలుసుకోగలమని ఆయన మనకు చెప్పాడు. మన పాపాలను ఇతరులకు సరఫరా చేసి వారి అధీనం చేయటానికి మనం ప్రయత్నించవచ్చని మనం జాగ్రత్తగా ఉండాలి. ఒక మర్మం ఏమిటంటే -మనం ఇతరులలో చూసే "నలుసు" లేదా బలహీనతను బట్టి మనం చాలా తీవ్రమై, "స్వనీతిపరులు"గా మారతాము. మనం ఇది చేయడానికి కారణం ఏమిటంటే మన స్వంత కళ్లల్లో ఉన్న "దూలము" నకు గల కారణాన్ని ఎవరూ చూడకుండా వారి గమనాన్ని (attention) తొలగించడమే.

ఈ దూలమనేది మనలను గూర్చిన మన న్యూనతా భావం కొరకైన మన నష్టపరిహారం (compensation) కావచ్చు. చాలా సందర్భాలలో మనం సరళం చేయడానికి ప్రయత్నిస్తున్నామంటే దానికి కారణం మన స్వంత పాపాన్ని గూర్చి మనం తెలుసుకోవడమే. మనల్ని మనం పరిశీలన చేసుకోవడానికి దేవుడు మనకు సామర్థ్యత నిచ్చాడు. మరియు మనం అలా చేయాలని ఆయన కూడా ఆశిస్తున్నాడు (2 కొరింథీ. 13:5). ఇతరుల నుండి నలుసులను తీసివేయటంలో సహాయంగా ఉండే నిమిత్తం మన స్వంత కంటిలో నుండి "దూలము"ను బయటకు తీసివేసుకొనుటకు పని చేయటాన్ని మనం ప్రారంభించాల్సిన అవసరం ఉంది. వారికి సహాయం అవసరం మరియు మనం వారికి సహాయం చేయాలని యేసు కోరుతున్నాడు (గలతీ. 6:1-5).

తీర్పు తీర్చడం వలన, నిజంగా మన సహోదరుడు లేక సహోదరి తన నిర్దిష్టమైన బలహీనతను జయించేలా సహాయపడుటకై మనం ప్రయత్నించటం లేదు; మనకి మనమే మన స్వంత తీవ్రమైన సమస్యను దాస్తున్నాము. దుష్టులైన ప్రజలు ఉద్దేశపూర్వకంగా ఇట్టి సంగతిని జరిగిస్తారు. ఇతరుల గుణానికి తీర్పు తీర్చుటకై మనం తృణీకరించినప్పటికిని, తీవ్రమైన **న్యూనతా భావాలతో** బాధపడే క్రైస్తవులు వీటిని చేస్తారు. న్యూనతా భావం అనేది చాలా తీవ్రమైన సమస్య మరియు క్షీణింపచేసే (degenerative) సమస్య. మరొక ప్రక్క, ఇది జయించడానికి అంత సులభం కాదు; అయినా, ఇది వేషధారణయై ఉంది. గనుక క్రైస్తవులు దీనిని తప్పక ఆపివేయాలని యేసు చెప్పాడు. దీని అర్థమేమిటంటే మనం "నిష్కాపట్యదృష్టి" (single eye)తో జీవితాన్ని వీక్షించటం (view) లేదు (మత్తయి 6:22).

అయితే ఇతరులకు తీర్పు తీర్చే అలవాటును ప్రజలు ఎలా జయిస్తారు? యేసు మనకు పరిష్కారమిచ్చాడు. మొదటిగా, మనం దీనిని ఎందుకు చేస్తామో ఆయన వివరించాడు. మనం తీర్చే తీర్పు మన పాపాన్ని బయటపెడుతుందే తప్ప మన వలన బలవుతున్న వ్యక్తి పాపాన్ని బయటపెట్టదు. మనం ఏమి చేస్తున్నామో మనమెరుగమని భావించటం అనేది "అయ్యో" (ah ha) అనే కదలికలలో ఇది ఒకటి. ఈ కదలికలలో ఒక దానిని మనం ఎదుర్కొన్నప్పుడు, మనం "సంపూర్ణ దృక్పథ మార్పు" (paradigm shift) ను చేయాల్సిన అవసరం ఉంది. అంటే, క్రొత్త అద్దాల జత ద్వారా మనం ఏమి చేస్తున్నామో దానిని మనం చూడాల్సిన అవసరం ఉంది. జరుగుచున్న దానిని గూర్చి ఒక బాహ్యమైన వైఖరిని నిర్వర్తించుటకై ఈ అద్దాలు మనకు అవసరం. మనం ఏమి చేస్తున్నామో దాని కొరకైన మన తలంపులను మనం పరిశీలించి దానిని త్వరగా చేస్తాము. "సంపూర్ణ దృక్పథ మార్పు" అంటే ఇదే. మన సహవాస సంబంధాలకై మనం క్రొత్త పటాల (maps) జతను కోరుకుంటాము. పటములనేవి అసలైన వాస్తవమైన దారి కావు. కాని నిజమైన వాస్తవికతను చేరటానికి మనం ఉపయోగించు సాధనాలే పటములు. ఇతరులతో స్నేహంగా ఉండటానికి ఇతరులకు తీర్పు తీర్చడం సరియైన పటం కాదని మనం నేర్చుకున్నప్పుడు, మనం ఒక "సంపూర్ణ దృక్పథ మార్పు"ను చేయాల్సిన అవసరం ఉంది. అయితే మనం యేసు బోధల నుండి మన పటాలను లేదా అద్దాలను పొందవలసిన అవసరం ఉంది.

మరొక ప్రక్క, మనం ఇతరులకు తీర్పు తీర్చేటప్పుడు, మనం చేస్తున్నది ఇప్పటికే మనం తెలుసుకున్నవారమైతే, అక్కడ మనం తీర్పు తీర్చడం ఆపివేయాలని యేసు చెప్పాడు. కేవలం ఇది మాత్రమే పరిష్కారం. అంతే, దానిని చేయటం ఆపండి. వృధా మాటలు అనేవి తీర్పు తీర్చడమైవుంది. ఇది న్యూనతాభావం కొరకైన నష్టపరిహారం యొక్క అసాధారణ రూపమైవుంది. ఐదవ వచనంలో, మన స్వంత జీవితాలను సరిచేసుకోమని యేసు చెప్తున్నాడు, అప్పుడు మనం ఇతర ప్రజల ప్రేరణలకు తీర్పు తీర్చము. ఎవరిచేతనైనా మనం తీర్పు తీర్చబడుచున్నామని భావించినప్పుడు మనం అందరం అనారోగ్యంగా భావిస్తాము. మన తప్పులను చూపించటం కొనసాగించే వ్యక్తితో స్నేహంగా ఉండటం కష్టం. సాంఘిక అంగీకరణను కలిగియుండటం అనేది సులభంగానే కనబడుతుంది, తీర్పు తీర్చే భాగాన్ని మనం ఖచ్చితంగా పూనుకోకూడదు.

లూకా క్షమాపణను మరియు తీర్పు తీర్చటాన్ని కలిపాడు. మనం గనుక ఒక వ్యక్తి యొక్క పాపాలను మరియు బలహీనతలను క్షమించినట్లయితే, దేవుడు మనల్ని క్షమించడు (లూకా 6:37). మనం క్షమించనట్లయితే, మనం క్షమాపణను పొందుతాము. మనం తీర్పు తీర్చకపోతే, మనకు తీర్పు తీర్చబడదు. శ్రేష్టమైన వైఖరి ఏమిటంటే క్షమించడం, అప్పుడు తీర్పు తీర్చడానికి ఏమీ ఉండదు.

బలంగా మరియు లోతుగా గట్టిగా పట్టుకునియున్న న్యూనతా భావాల వలన ఇతర ప్రజలకు తీర్పు తీర్చే ప్రజలు తమ సమస్యల పట్ల ఒక విభిన్నమైన విధానాన్ని (approach) తీసుకోవలసివుంది. యేసు మనకు లక్షణాలను గూర్చి చెప్పాడు. ప్రజలు తక్కువగా ఉన్నట్లు భావించినప్పుడు తమను తాము కాపాడుకోవటానికి ఇంతకు ముందు చెప్పబడిన రక్షణ సంవిధానము (defenece mechanisms) లలో కొన్నిటిని వాడుటకు అలవాటు పడ్డారు. విషయమేమిటంటే, ఏ మనుష్యుడు మరొక మనుష్యుని పట్ల తక్కువవాడు కాదు (రోమా 3:10-18). పరిపక్వత గల ప్రజలందరూ పతనమైయ్యారు గనుక వారందరికి విశ్వాసం చేత నీతిమంతులుగా తీర్చబడుట అనేది అవసరమైవుంది; కాబట్టి, ఈ వ్యక్తితో ఉన్న సమస్య ఏమిటంటే అతడు తన గూర్చి తాను ఎలా భావిస్తాడు. వారు తమ భావాల చేత మోసగించ బడుతున్నారు.

ఒక్కో విషయం నొద్ద, బహుశ కొన్ని విషయాల నొద్ద, వారు ఇతర ప్రజల వలె దేవునికి ప్రాముఖ్యమైనవారు కాదని వారి ఆలోచనల ద్వారా తమ గతంలో వారు మోసగించబడుచుండేవారు. ఇది నిజం కాదు. ఇది ఒక అబద్ధం. అయినా వారు ఈ అబద్దాన్ని తమ మనస్సాక్షి స్వభావంలోనికి అంగీకరించారు. తమపై పెట్టబడిన తీర్పు కొరకైన నింద వారేనని భావించేలా వారు తయారు చేయబడియుండవచ్చు. ఇది అవమానాన్ని ఉత్పత్తి చేస్తుంది. అవమానము అనేది అణచుశక్తియైయున్నది. వారు ఈ అబద్ధాన్ని తమ మనస్సాక్షి నుండి తృణీకరించారు. మరియు వారు దానిని తెలియని స్థితిలోనికి అణచివేసారు -కాని అది కన్పించకుండా పోలేదు (disappear). ఈ రీతిగా లోతైన చీకటి న్యూనతా భావాలు వృద్ధి అవుతాయి. మరొక మాటలో, తక్కువగా ఉండే తలంపు అనేది మహిమ కొరకైన మానవాళి అవసరతకు ఎంతో భిన్నమైనది. దీనిని ప్రజలు ఇష్టపూర్వకంగా అంగీకరించరు. ఇది చాలా బాధాకరమైనది. కొంత మంది దీనిని అసంకల్పిత స్థాయిలో అణచివేసి దానిని బంధించివేస్తారు. ఇది ఒక మిశ్రిత భావం వలె పని చేస్తుంది మరియు వారిని నీతి ప్రవర్తన కంటె దిగువ స్థాయికి త్రోసి వేస్తుంది.

కొంత మంది "అబద్ధాన్ని" తెలిసి అంగీకరిస్తారు మరియు ఇతరుల చేత వారు ఉంచబడిన అల్పస్థాయిలోనే (inferior caste) జీవిస్తారు. వారు దీనిని ఇష్టపడరు కాని ఎదిరించుటకు గుణబలాన్ని వారు కలిగియుండలేదు గనుక వారు అబద్ధాన్ని జీవిస్తారు. ఏ సందర్భంలోనైనా "అబద్ధానికి" జవాబు "సత్యమే." "నీవు గెలువు, నేను ఓడిపోతాను" అనే దానిపై ఆధారపడిన సంబంధాన్ని ఎన్నడూ అంగీకరించవద్దు. సరియైన అలవాటు ఏమిటంటే "నీవు గెలువు, నేను గెలుస్తా, లేదా అసలు వ్యవహారమే లేదు."

గనుక మనలో న్యూనతా భావాలతో వ్యవహరించాల్సిన అవసరమున్నవారు యేసు చెప్పేది వినాలి. మొదటిగా, మన ప్రవర్తన మన న్యూనతా భావాల చేత అధిగమించబడినప్పుడు మనం ఎలా గుర్తించాలో ఆయన మనకు చెప్పాడు. ఇది "మన కంటిలో దూలము" అనే ప్రవర్తనయైయున్నది. ఏ పరిస్థితిలోనైనా తమ స్వగౌరవాన్ని కాపాడుకోవటానికి "దూలము"ను ఇష్టపూర్వకంగా మోసేవారు వారొకవేళ కోరుకున్నట్లయితే అలా చేయడం ఆపివేయగలరు. ఒక మిశ్రిత భావాన్ని పూర్తిగా బహిష్కరించటం అనేది అంత సులువైన విషయం కాదు. మానసిక వైద్య నిపుణులు మనకు కౌన్సిలింగ్ చేసేటప్పుడు మన జీవితాలలో ఈ న్యూనతా భావాలు మొదట జరిగిన చోటికి మరియు మొదట జరిగిన సమయానికి మనం తిరిగి వెనక్కి వెళ్లటానికి ప్రయత్నించమని చెప్తారు.

తమ గూర్చి తాము న్యూనతగా, అల్పంగా భావించుకునే ప్రజలు దేవుని రాజ్యాన్ని గూర్చి ఆలోచించి (consider) దేవుడు లోకాన్ని సృజించకమునుపే మనం తన బిడ్డలు కావాలని ఆయన ఎలా ఉద్దేశించాడో దానిని పరిగణించ వలసిందిగా యేసు చెప్పుచున్నాడు (రోమా 8:28-30). తర్వాత ఆయన రక్తం ద్వారా దేవుని నూతన నిబంధనను గురించి మనకు చెప్పుచున్నాడు (హెబ్రీ. 8:10-12). ఒక దేవుని కుమారునిగా ఉండుటకు సృష్టించబడిన మనం వాస్తవానికి ఆ విషయంలో న్యూనతగా ఉన్నప్పుడు దేవుడు మనలను ఎంతగా ప్రేమించాడో ఆయన మనకు చెప్పుచున్నాడు (గలతీ. 4:4-7). నూతనజన్మ పొందటం చేత న్యూనతా భావాలన్నిటితో ఉన్న పాపం యొక్క ప్రాచీన పురుషుడ్ని మనం తొలగించు కోగలమని ఆయన మనకు చెప్పుచున్నాడు (యోహాను

3:3-8; రోమా 6:1-11). ప్రజలను గూర్చి ఇది సత్యమే. న్యూనతాభావాలున్న ప్రజలు క్రమంగా బైబిలును అభ్యసించటం వలన యేసు చెప్పుచున్న దానిని వినాల్సిన అవసరత ఉంది. అలా కొనసాగే అభ్యాసంలోనికి ప్రవేశించటం వలన, దేవుడు మనల్ని ఎంత ప్రేమిస్తున్నాడో యేసు మనకి యింకా, యింకా చెప్తాడు. ఆయన దానిని అనుదినం ఋజువు చేస్తాడు. ఇదే యేసు ఇచ్చే పరిష్కారం.

## చర్చ కోసం ప్రశ్నలు

1. తీర్పు తీర్చటాన్ని గూర్చిన యేసు విషయాన్ని అపొస్తలుడైన పౌలు మరొక స్థాయికి ఎలా మోసుకొని వెళ్లాడు?
2. ఇతర ప్రజలకు తీర్పు తీర్చటాన్ని గూర్చి చాలా మంది ప్రజలు భావించేదేమిటి?
3. ఒక మిశ్రిత భావం యొక్క స్వభావాన్ని వివరించండి.
4. ఒక మిశ్రిత భావం యొక్క విధ్వంసకర ప్రభావములలో కొన్నిటిని పేర్కొనండి.
5. కొంత మంది ప్రజలు రక్షణ సంవిధానములను (defense mechanisms) ఎందుకు ఉపయోగిస్తారు?
6. స్వ-ప్రేమ మరియు స్వ-గౌరవము మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటి?
7. ఇతరులను గూర్చి ప్రజలు తీర్పు తీర్చటాన్ని యేసు నిషేధించాడా? దయచేసి మీ జవాబును వివరించండి.
8. సాధారణంగా ప్రజలు ఇతరులకు ఎందుకు తీర్పు తీరుస్తారు?
9. తీర్పు తీర్చే ప్రజలు తమ స్వంత లోపాలను ఎలా బయలుపరుస్తారు?
10. తమ స్వగౌరవాన్ని కాపాడుకునే నిమిత్తం ఇతరులకు తీర్పు తీర్చే ప్రజలకు యేసు ఇచ్చిన ఆజ్ఞ ఏమిటి?
11. తమ స్వఘనత కోసం ప్రజలకు ఇష్టపూర్వకంగా తీర్పు తీర్చే వారి కంటే న్యూనతా భావాలతో బాధపడే ప్రజలు తీర్పు తీర్చటాన్ని జయించడానికి ఒక విభిన్నమైన విధానాన్ని తీసుకోవాల్సిన అవసరమేమిటి?
12. న్యూనతాభావాలను జయించటానికి యేసు ప్రజలకెలా సహాయం చేస్తాడు?